## ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన మొబైల్ ఇంటర్నెట్ కలిగిన 3 దేశాలివే




అసలే డిజిటల్ యుగం.. నేటి డిజిటల్ యుగంలో మొబైల్ ఇంటర్నెట్ స్పీడ్ అనేది మన దైనందిన జీవితంలో అంతర్భాగంగా మారింది. ఆన్‌లైన్‌లో పని చేస్తున్నా, వీడియోలను చూస్తున్నా లేదా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నా, వేగవంతమైన ఇంటర్నెట్ చాలా అవసరం. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్398.51 మొబైల్ ఇంటర్నెట్ స్పీడ్‌ని అందిస్తూ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. ఈ అత్యంత వేగం కలిగిన ఇంటర్నెట్ వినియోగదారులకు కేవలం 2.5 సెకన్లలో 1జీబీ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసేందుకు అనుమతిస్తుంది కువైట్ 239.83 మొబైల్ ఇంటర్నెట్ స్పీడ్‌తో మూడో స్థానంలో నిలిచింది. నివాసితులు హై క్వాలిటీ ఇంటర్నెట్ సేవలను సులభంగా పొందడానికి వీలు కల్పిస్తుంది. సాంకేతిక ఆవిష్కరణలకు ప్రసిద్ధి చెందిన దక్షిణ కొరియా 141.23 మొబైల్ ఇంటర్నెట్ వేగంతో నాల్గవ స్థానంలో ఉంది. డిజిటల్ రంగంలో తన నాయకత్వాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. 133.47మొబైల్ ఇంటర్నెట్ వేగంతో నెదర్లాండ్స్ ఐదో స్థానాన్ని పొందింది. విశ్వసనీయమైన ఇంటర్నెట్ సేవలను అందించడంలో బలమైన సాంకేతిక మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషించాయి. ఈ జాబితాలో డెన్మార్క్ (130.05 నార్వే (128.77 సౌదీ అరేబియా (122.28 బల్గేరియా (117.64 లక్సెంబర్గ్ (114.42 కూడా ఉన్నాయి. ఈ దేశాలు తమ పౌరులకు వేగవంతమైన, విశ్వసనీయమైన ఇంటర్నెట్ సేవలను అందిస్తున్నాయి. ఈ దేశాలలో చెప్పుకోదగిన మొబైల్ ఇంటర్నెట్ వేగం ఎంటర్‌టైన్మెంట్ ఎక్స్‌పీరియన్స్ మెరుగుపరచడమే కాకుండా పని, రోజువారీ జీవితాన్ని మరింత సమర్థవంతంగా చేస్తుంది. సాంకేతికత అభివృద్ధి చెందుతున్నందున ఈ దేశాల నివాసితులు టాప్ రేంజ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ నుంచి మరింత ప్రయోజనం పొందుతున్నారు.

## ఓరి దేవుడా మనుషులకు స్నానం చేయించే మెషీన్లు కూడా వచ్చేశాయ్..



ప్రస్తుత జనరేషన్ లో మనం కేవలం బట్టలు ఉతికే వాషింగ్ మెషిన్లు మాత్రమే చూస్తున్నాం.. కొన్నాళ్ల తర్వాత బట్టలు ఉతికి ఆరేసినట్లు.. "నేనున్నా.. ధైర్యంగా పరీక్షలు రాయండి" నిరుద్యోగులకు ఛైర్మన్ హామీఅయితే, జపాన్‌కు చెందిన 'సైన్స్ కో' కంపెనీ ఇంజనీర్లు ఈ మెషీన్‌ను తయారు చేసినట్టు ఓ వార్త సంస్థ కథనం ప్రసారం చేసింది. ఇది ఈ మెషీన్‌లోని ఆ వ్యక్తి శరీరం, చర్మం తీరును బట్టి వాష్ అండ్ డ్రై ఆప్షన్స్ ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిర్ణయిస్తుందన్నారు. ఒసాకా కన్సాయ్ ఎక్స్‌పోలో 1,000 మంది అతిథులు ప్రయోగాత్మకంగా వాడుకోవటానికి ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ఈ ప్రదర్శన తర్వాత మాస్ ప్రొడక్షన్ వర్షన్‌ను రిలీజ్ చేస్తామని జపనీస్ షవర్‌హెడ్ సంస్థ సైన్స్ కో కంపెనీ ఛైర్మన్ ఆయోమా వెల్లడించారు. ఉబర్‌కు కోర్టు షాక్.. టైమ్‌కి క్యాబ్ రానందుకు రూ.54వేలు ఫైన్ఇక, మనుషుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని జపాన్ ఇంజినీర్లు దీన్ని రూపొందించారు. ఈ ఫైటర్‌జెట్ కాక్‌పీట్ ఆకారంలోని ప్లాస్టిక్ ప్యాడ్‌లోకి మనిషి వెళ్లిన తర్వాత.. అది సగానికిపైగా గోరు వెచ్చని నీటితో నిండుతుంది. ఆ తర్వాత అందులోని హైస్పీడ్ జెట్స్ నీటిని వేగంగా చిమ్ముతాయి. స్నానం చేసే వ్యక్తిని ఆహ్లాదపర్చేందుకు ఇందులో మరిన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఏఐ ద్వారా స్నానం చేస్తున్న వ్యక్తి శారీరక పరిస్థితిని మెషీన్ సేకరించి.. దానికి అనుగుణంగా పని చేస్తుందని సైన్స్ కో కంపెనీ పేర్కొంది. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఒసాకాలోని ఎక్స్‌పో 2025లో మిరాయ్ నింగెన్ సెంటకుకిని ప్రదర్శించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## ప్రతి ఆరు నిమిషాలకు ఒక కొత్త టెక్నాలజీ

### పేటెంట్ రైట్స్ కోసం భారీగా దరఖాస్తులు




భారతదేశ వ్యాప్తంగా గత ఆర్థిక సంవత్సరంలో సుమారు 92,000 పేటెంట్ రైట్స్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఇది సాంకేతిక, శాస్త్రీయ అభివృద్ధికి కేంద్రంగా భారత్‌లో పెరుగుతున్న మేధస్సుకు సూచిక అని కంట్రోలర్ జనరల్ ఆఫ్ పేటెంట్స్, డిజైన్స్, ట్రేడ్‌మార్క్స్ ఉన్నత్ పండిట్ పేర్కొన్నారు. అధికార మార్పిడిపై డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలుకాగా, వివిధ రంగాలలో ఐపీ రక్షణ కోసం రూపొందించిన మార్గదర్శకాలను పునరుద్ధరించేందుకు కసరత్తు కొనసాగుతుందని కంట్రోలర్ జనరల్ ఆఫ్ పేటెంట్స్, డిజైన్స్, ట్రేడ్‌మార్క్స్ ఉన్నత్ పండిట్ చెప్పుకొచ్చారు. అలాంటి, గైడ్ లైన్స్ ను మరింత బలోపేతం చేసేందుకు పరిశ్రమలు, ఐపీ వాటాదారులు కూడా సహకారం అందించొచ్చని వెల్లడించారు. ఐపీ హక్కుల వ్యవస్థను సృష్టించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమర్థవంతమైన ఐపీ ఫైలింగ్‌ల దిశగా తాము పని చేస్తున్నాం.. మంజూరైన పేటెంట్లలో ఈ వేగవంతమైన పెరుగుదల కనిపిస్తుంది.. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అనేక ఆవిష్కరణలతో పేటెంట్ రైట్స్ కోసం దరఖాస్తులు చేసే వారి సంఖ్య క్రమంగా పెరగడాన్ని ఇది ప్రతిబింబిస్తోందని ఉన్నత్ పండిట్ తెలిపారు.

## చివరి నిమిషంలో పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా కారణం ఏంటంటే..

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) కమర్షియల్ రాకెట్ ప్రయోగం ఆఖరి నిమిషంలో నిలిచిపోయింది.. బుధవారం పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం- షార్‌లో ఈ రోజు (బుధవారం) సాయంత్రం 4 గంటల 08 నిమిషాలకు పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ ప్రయోగాన్ని నిర్వహించనున్నట్లు ఇస్రో వెల్లడించింది.. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ కక్ష్యలోకి చేర్చనున్నట్లు తెలిపింది.. సరిగ్గా ప్రయోగానికి ముందు ప్రోబాలో సాంకేతిక లోపం ఉన్నట్లు గుర్తించడంతో.. దీనిని గురువారానికి వాయిదా వేశారు.. గురువారం సాయంత్రం 4.12 నిమిషాలకు ప్రయోగం నిర్వహించనున్నారు. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 ఉపగ్రహం సూర్యుడిపై పరిశోధనలు చేయనుంది. సూర్యకిరణాలను అధ్యయనం చేసే మిషన్.. ప్రోబా -3 లో రెండు శాటిలైట్లు ఉన్నాయి.. 310 కేజీల బరువుండే కరోనా గ్రాఫ్ స్పేస్ క్రాఫ్ట్, 240 కేజీల ఓకల్టర్ స్పేస్ క్రాఫ్ట్ .. ఈ జంట శాటిలైట్లు కక్ష్యలో లాబోరేటరీలా పనిచేస్తాయి. ఈ రెండు కలిసి కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టిస్తాయి. ఆ తర్వాత ఆ కృత్రిమ గ్రహణాన్ని అధ్యయనం చేయనున్నాయి. కాగా.. అంతకుముందు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు ఇస్రో శాస్త్రవేత్తలు. %ూూూం% సీ-59 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని శ్రీవారికి ప్రత్యేక పూజలు కూడా చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు ప్రతీ ప్రయోగానికి ముందు తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల శ్రీవారి ఆశీస్సులతో పాటు దేశ ప్రజల ఆశీస్సులు, మద్దతు తమకుండాలని ఇస్రో శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.

# ఆర్బీఐ సంచలన నిర్ణయం ఏటీఎం కార్డులు బ్లాక్ కారణం ఏంటో తెలుసా?




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల ఒక ముఖ్యమైన అప్‌డేట్‌ను విడుదల చేసింది. ఇది దేశవ్యాప్తంగా ఏటీఎం కార్డ్ వినియోగదారులను ప్రభావితం చేయబోతోంది. ఆర్బీఐ అప్‌డేట్ డిసెంబర్ 5, 2024 నుండి అమలులోకి వచ్చింది. ఏటీఎం కార్డ్ హోల్డర్లందరూ తమ కార్డ్‌ని వారి మొబైల్ నంబర్‌తో లింక్ చేయడం తప్పనిసరి అని పేర్కొంది. ఇది చేయకపోతే ఏటీఎం కార్డ్ పని చేయదు. బ్లాక్ కావచ్చు. మిత్రమా.. డిసెంబర్ 31 వరకు చివరి అవకాశం.. లేకుంటే రూ.10 వేల పెనాల్టీ!అలాగే, డిజిటల్ లావాదేవీలలో భద్రతను కొనసాగించడానికి, వారి మొబైల్ నంబర్ వారి బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడిందని నిర్ధారించుకోవాలని ఖాతాదారులందరినీ రిజర్వ్ బ్యాంక్ కోరింది. ఆర్బీఐ కొత్త ఆర్డర్ ప్రకారం.. ఖాతాదారులందరికీ మొబైల్ నంబర్‌తో ఏటీఎం కార్డ్‌ని లింక్ చేయడం తప్పనిసరి. ఈ లింకింగ్ ప్రక్రియ పూర్తి కాకపోతే, డిసెంబర్ 5 తర్వాత ఏటీఎం కార్డును బ్లాక్ చేయవచ్చు. ఎలాంటి అనధికార లావాదేవీలను నివారించడానికి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నట్లు ఆర్బీఐ తెలిపింది. డిజిటల్ బ్యాంకింగ్‌ను ప్రోత్సహించడానికి, సైబర్ భద్రతను నిర్ధారించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ చర్య తీసుకుంది. ఏటీఎం కార్డ్‌తో మొబైల్ నంబర్‌ను లింక్ చేయడానికి, కస్టమర్‌లు వారి బ్యాంక్ శాఖను సంప్రదించవచ్చు లేదా ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా లింక్ చేయవచ్చు. మొబైల్ నంబర్‌ను ఏటీఎం కార్డ్‌తో లింక్ చేయడం ముఖ్య ఉద్దేశ్యం భద్రతను పెంచడం. మీ మొబైల్ నంబర్‌ను మీ ఏటీఎం కార్డ్‌కి లింక్ చేసినప్పుడు మీరు బ్యాంక్ చేసే అన్ని లావాదేవీలపై తక్షణ హెచ్చరికలను పొందుతారు. ఇలా చేయడం వల్ల మోసాలను అరికట్టవచ్చని ఆర్బీఐ ఉద్దేశం. ఎందుకంటే ఎవరైనా మీ కార్డును ఉపయోగిస్తే, మీరు వెంటనే సమాచారాన్ని పొందుతారు. ఏటీఎం కార్డ్ బ్లాక్ అయితే ఏం చేయాలి?ఏదైనా కారణం చేత మీ ఏటీఎం కార్డ్ బ్లాక్ చేయబడితే మీరు ముందుగా మీ బ్యాంక్ బ్రాంచ్‌ని సందర్శించి దాని గురించి తెలియజేయాలి. ఏటీఎం కార్డ్ ఎందుకు మూసివేయబడిందో మీరు బ్యాంక్ శాఖ నుండి తెలుసుకుంటారు. మీకు కొత్త కార్డ్‌ని మళ్లీ జారీ చేయవచ్చు. అలాగే, మీ కార్డ్ పోయినా లేదా దొంగిలించబడినా, మీరు వెంటనే బ్యాంకుకు తెలియజేయాలి. తద్వారా దాన్ని బ్లాక్ చేయవచ్చు.

# ఆయుష్షు పెంచే 'ఏఐ'



- వైద్య సేవల్ని శాసించే దిశగా కృత్రిమ మేధ.. ఇందుకోసం సంస్కరణలు తెస్తున్న ప్రపంచ దేశాలు
- ఏఐతో వేగంగా వైద్య సేవలు
- రోగ నిర్ధారణ, సలహాలు, చికిత్సల్లో కచ్చితత్వం వస్తుంది
- ప్రస్తుతం హెల్త్ కేర్‌లో 6 శాతం మాత్రమే ఏఐ సేవలు
- భవిష్యత్‌లో ఇది 85 శాతానికి చేరే అవకాశం
- వైద్య రంగంలో ఏఐ వినియోగంలో భారత్ కూడా పురోగమిస్తోంది
- భారత్ మరింతగా దృష్టి సారిస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయి
- అమెరికన్ సొసైటీ ఆఫ్ గ్యాస్ట్రో ఇంటెస్టైనల్ ఎండోస్కోపీ ప్రెసిడెంట్ డా.ప్రతీక్ శర్మ

కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఏఐ).. అన్ని రంగాల్లోనూ ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సమూల మార్పులు తెస్తోంది. అత్యంత వేగంగా, కచ్చితత్వంతో కూడిన ఫలితాలతో ప్రపంచాన్ని మార్చేస్తోంది. వైద్య రంగంలోనూ వేగంగా చొచ్చుకు వస్తున్న ఈ కృత్రిమ మేధ మనిషి ఆయుష్షును పెంచడానికి కూడా దోహద పడుతుందని ప్రఖ్యాత వైద్య నిపుణులు, అమెరికన్ సొసైటీ ఆఫ్ గ్యాస్ట్రో ఇంటెస్టైనల్ ఎండోస్కోపీ ప్రెసిడెంట్ డా. ప్రతీక్ శర్మ తెలిపారు. భవిష్యత్తులో వైద్య రంగాన్ని కృత్రిమ మేధ (ఏఐ) శాసిస్తుందని, ప్రపంచవ్యాప్తంగా వైద్య సేవలు ప్రజలకు చేరువ చేసే విధానంలో సమూల మార్పులు రాబోతున్నాయని ఆయన చెప్పారు. విశాఖలో జరిగిన డీప్‌టెక్ సదస్సులో పాల్గొన్న డా. ప్రతీక్ శర్మ వైద్య రంగంలో కృత్రిమ మేధ వినియోగంపై పలు ఆసక్తికరమైన అంశాలను వెల్లడించారు. కృత్రిమ మేధ అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్నా.. వైద్య రంగంలో మాత్రం అట్టడుగున ఉంది. వైద్య సేవల రంగంలో ఏఐ, ఆటోమేషన్, రోబోటిక్స్ వంటి సాంకేతికతలు కీలక ప్రభావం చూపిస్తున్నాయి. ఈ రంగంలో ఏఐ వినియోగం పెంచడానికి అన్ని దేశాలూ సంస్కరణలు కూడా తెస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చూస్తే హెల్త్ కేర్‌లో ఏఐ సేవలు 6 శాతమే. 2022కి యూఎస్‌లో ఏఐ అడాప్షన్ రేట్ 19 శాతమే ఉంది. 2047కి 85 శాతం వరకూ పెరిగే సూచనలున్నాయి. ఇది వైద్య సేవల్ని వేగవంతం చేయడమే కాకుండా మనిషి ఆయుష్షును పెంచేందుకు కూడా దోహదపడుతుందని భావిస్తున్నాం. ఏఐ వినియోగంతో రోగ నిర్ధారణ, సలహాలు, చికిత్సల్లో కచ్చితత్వం వస్తుంది. చాలా సమయం ఆదా అవుతుంది. ఔషధ పరిశోధనల్లోనూ ఏఐ సేవలు విస్తృతమవుతున్నాయి. హెల్త్ కేర్‌లో ఏఐ వినియోగం కోసం అన్ని దేశాలూ పెట్టుబడులు భారీగా పెంచుతున్నాయి. అమెరికా ప్రస్తుతం 28.24 బిలియన్ డాలర్లు మాత్రమే వెచ్చిస్తోంది. 2030కి 187.85 బిలియన్ డాలర్లను పెట్టుబడులుగా పెట్టాలని నిర్ణయించింది. హెల్త్ కేర్‌లో ఏఐ వినియోగంలో భారత్ కూడా పురోగమిస్తోంది. భారత్‌లో 2022కి 0.13 బిలియన్ డాలర్లు మాత్రమే పెట్టుబడులుండగా.. 2030కి 2.92 బిలియన్ డాలర్లకు చేరుకోనుంది. ఇది శుభపరిణామమే అయినా.. భారత్ మరింతగా దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలు అందుకుంటుంది. హెల్త్‌కేర్‌లో ఏఐ ఆధారిత అప్లికేషన్లు చాలా వరకూ వినియోగంలో ఉన్నాయి. డయాగ్నసిస్‌ను మరింతగా మెరుగుపరిచేందుకు, రోగి వైద్య రికార్డుల నిర్వహణ, వ్యక్తిగత వైద్య సేవల అభివృద్ధి, వైద్యులపై పనిభారం తగ్గించడం మొదలైన అంశాలకు సంబంధించిన యాప్స్ ఉన్నాయి. ఇప్పటికే వీటిని అమెరికా, చైనా, రష్యా, జపాన్ వంటి దేశాల్లో ఉపయోగిస్తున్నారు. భారత్‌లో పేరొందిన ఆస్పత్రుల్లో ఇప్పుడిప్పుడే ఇవి ప్రారంభమవుతున్నాయి. క్యాన్సర్ చికిత్సలో ఆంకాలజీ విభాగంలో ఏఐ అద్భుత ఫలితాలు అందిస్తోంది. ప్రాథమిక దశలో బ్రెస్ట్ క్యాన్సర్‌ని గుర్తించడం కష్టతరం. కానీ, అమెరికాలో అతి తక్కువ సమయంలోనే ఏఐ ద్వారా రొమ్ము క్యాన్సర్‌ని గుర్తించారు. సెర్టిస్ ఏఐ యాప్ ద్వారా ఇది సాధ్యమవుతోంది. ఏఐ-డ్రివెన్ ఆంకాలజీ డ్రగ్ డిస్కవరీతో ఫలితాలు రాబడుతున్నారు. ఊపిరితిత్తులు, మెదడు, మెడ, చర్మ సంబంధమైన క్యాన్సర్ల గుర్తింపు ఫలితాలు కూడా వీలైనంత త్వరగా అందించేలా యాప్‌ల అభివృద్ధి జరుగుతోంది. ఏఐ ద్వారా మారుమూల గ్రామాలకూ వైద్య సేవలు చేరువవుతున్నాయి. ఇప్పుడు ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ వినియోగిస్తున్నారు. ఈ ఫోన్‌లో ఏఐ ఉంటే.. ఆ ఫోన్ కూడా ఒక డాక్టర్‌గా మారిపోతుంది. ఏఐ డ్రివెన్ రిమోట్ కేర్ యాప్‌తో మారుమూల పల్లెల్లో ఉన్న రోగితో డాక్టర్ నేరుగా మాట్లాడి.. బీపీ, పల్స్ చెక్ చేసే వ్యవస్థ అందుబాటులోకి వచ్చేసింది. వైద్యుల అపాయింట్‌మెంట్, వైద్య సలహాలు, సూచనల్ని చాట్‌బాట్ ద్వారా అందించే రోజులు కూడా వచ్చేశాయి.

## లగ్జరీ ఇల్లు కొన్న నారాయణమూర్తి.. ధర ఎంతో తెలిస్తే షాక్.. అక్కడే విజయ్ మల్యా



ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కొత్త ఇంటిని కొనుగోలు చేశారు. నివేదిక ప్రకారం ఈ ఇంటి ధర అక్షరాల రూ.50 కోట్లు. నారాయణ మూర్తి బెంగళూరులోని కింగ్‌ఫిషర్ టవర్‌లోని 16వ అంతస్తులో 4 బెడ్‌రూమ్‌లు, 5 కార్ పార్కింగ్ ఉన్న ఇంటిని కొనుగోలు చేశారు. ఇక్కడ విజయ్ మాల్యాతో సంబంధం ఉంది. నారాయణమూర్తి ఇప్పుడు ఇల్లు తీసుకున్న చోట గతంలో విజయ్ మాల్యా కూడా అక్కడే ఉండేవారు. నారాయణమూర్తి ఇల్లు కొన్న టవర్‌లో ఆయన భార్య సుధా మూర్తి కూడా నాలుగేళ్ల క్రితం ఇదే టవర్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, ఈ ఇల్లు 8400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. అలాగే చదరపు అడుగు ధర రూ.59,500. మూర్తి ఈ ఇంటిని ముంబై వ్యాపారవేత్త నుండి కొనుగోలు చేశారు. విజయ్ మాల్యా ఇల్లు కూడా ఇక్కడే..నారాయణమూర్తి ఇల్లు కొన్న టవర్‌లో విజయ్ మాల్యాకు కూడా అంతకుముందు అక్కడ ఇల్లు ఉంది. 2010 సంవత్సరంలో మాల్యా, ప్రెస్టీజ్ గ్రూప్ మధ్య ఇక్కడ ఒక ప్రాజెక్ట్ ప్రారంభమైంది. అప్పట్లో అపార్ట్‌మెంట్లు చదరపు అడుగుకు రూ.22 వేలకు విక్రయించగా ఇప్పుడు వాటి ధరలు రెండింతలు పెరిగాయి. ఈ అపార్ట్‌మెంట్ దాదాపు 4.5 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో 81 ప్రత్యేక అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. ఈ కింగ్‌ఫిషర్ టవర్ 34 అంతస్తులు. ఈ వ్యక్తులు బెంగళూరులో కూడా ఇళ్లు కొనుగోలు:ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి ఇల్లు కొనుగోలు చేసిన అపార్ట్‌మెంట్‌లో రెండేళ్ల క్రితం కర్ణాటక ఇంధన శాఖ మంత్రి కేజే జార్జ్ కుమారుడు రానా జార్జ్ రూ.35 కోట్ల విలువైన ఫ్లాట్‌ను కొనుగోలు చేశారు. క్వెస్ట్ గ్లోబల్ ఛైర్మన్ అజిత్ ప్రభు హెబ్బాల్ సమీపంలోని ఎంబసీ వన్‌లో 16 వేల చదరపు అడుగుల అపార్ట్‌మెంట్‌ను చదరపు అడుగుకు దాదాపు రూ.31 వేల చొప్పున కొనుగోలు చేశారు. ఈ ఏడాది ప్రారంభంలో బెంగళూరుకు చెందిన %ుబవం జశీతీజూ% ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అజిత్ ఐజాక్, %×ు% రాజధానిలోని బిలియనీర్ల వీధి అయిన కోరమంగళ ప్రాంతంలో రూ. 67.5 కోట్ల విలువైన 10,000 చదరపు

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com